# రసాభాసం

మార్చి ఏడో తారీఖు. ఇంక పెద్దపరీక్షలు పదిరోజులున్నాయి. ప్రస్తుతం 'ప్రిపరేషను' సెలవులు——

యూనివర్సిటీ హాస్టల్లో ఒకగదిలో ఒంటరిగా రెండుజాములరాత్రి గుండెలమీద పుస్తకం పరుచుకుని రసప్రకరణం చర్వణం చేస్తూ చరమావస్థలో ప్రవేశించిన ఒక ఫైనలియర్ తెలుగానర్సు విద్యార్థినోటినుండి హఠాత్తుగా వెలువడిన వాక్యాల మిది:——

'ఏకత్రైవానురాగశ్చేత్ తిర్యఙ్మ్లేచ్ఛగతోపివా
యోషితో బహుసక్తిశ్చేత్ రసాభాసస్త్రిధామతః॥'

ఆ సమాధ్యవస్థలోనే ఎవరో అతన్ని 'అర్ధరాత్రి ఏమిటయ్యా యిలా పేలుతున్నావు?' అని ప్రశ్నించినట్లైంది——

'ఇదాఅండీ——రసాభాసలక్షణం!' అన్నాడు గంగాధరం.

'ఏమిటి దానర్థం?'

'అవధరింపుడు. నాయికా నాయకుల్లో అనురాగం ఏ ఒక్కరికి మాత్రమే వున్నా, శృంగారాదులు జంతువుల పరంగాగాని మ్లేచ్ఛుల పరంగాగాని వర్ణించబడినా, ఒక యువతి బహు గ్రంథ పారాయణచేసినా అంటే బహునాయకపరాయణ అయినా ఈ మూడు సందర్భాల్లోనూ దాన్ని రసాభాసమంటారు?'

'ఒకయువతి బహునాయక పరాయణ అయితే రసాభాస మన్నావు. మరి ద్రౌపది మాటేమిటి?'

'ఆవిడ సంగతి యిందుల కపవాదంబు (ఎక్సెప్షన్). ఆమె కొక పూర్వజన్మ సమయం (కన్సెషన్) వుంది. దానికంతా భారతమంత చారిత్రక పూర్వరంగం వుందిలెండి. అదీగాక ఆమె పంచపాండవులనూ అగ్నిసాక్షిగా పెళ్లాడింది. "అనౌచిత్య ప్రవృత్తిత్వేతు ఆభాసో రసభావయోః" అని మరో సూత్రంవుంది. అనగా రసభావములనుచితంగా ప్రవర్తిల్లితే అవి తదాభాసములు మాత్రమే అవుతాయి. అనౌచిత్యమంటే లోకమర్యాదాతిక్రమణం అన్నారు పెద్దలు. బహుభర్తృత్వం అనే ఆచారం ఇప్పటికీ కొన్ని దేశాల్లోవుంది. అప్పుడూ అది ద్రౌపది పుట్టిన పాంచాలదేశంలో వుండేదికాబోలు! అంచేత అది లోకమర్యాదాతిక్రమణం కాదు——అనగా అనుచితంబు కాదు——అనగా రసాభాసంబు కాదని తాత్పర్యంబు' అని ఒక్క బిగినిపారం అప్పచెప్పినట్లు చెప్పాడు గంగాధరం.

## యస్వీ జోగారావు

'ఇంతేనటోయ్. మరిలేవూ మార్గాంతరాలు ఆ విషయాన్ని సమర్థించడానికి?'

'లేకేమండి. శాస్త్రాల్ని ఎప్పుడూ దేశకాల పాత్రలనుబట్టి సమన్వయం చేసుకోవాలని శాస్త్రకారులే చెప్పారు'

'మరింకేం. కాని ఈ విజ్ఞానమర్మం, ఈ ధర్మసూక్ష్మం నీతోటి వాళ్ళందరికీ చెప్పి పుణ్యం కట్టుకుని తరింపజెయ్యొద్దూ మరి నీలాంటివాడు!'

'ఆపుణ్యం నేను కట్టుకోలేదన్నమాటగాని, చాలామంది తరిస్తూనే వున్నారులెండి యథాశక్తి స్వయంపాకంగా.'

'మరి యోషితో బహుసక్తిశ్చేద్రసాభాసః' అన్నావుకదా——ఒక యువతికి కట్టుకొన్న భర్తమీదతప్ప మరోకాయనమీద ఒక్కగానొక్క ఆయనమీదే సక్తి వుందనుకో. మరి అప్పుడేమంటావు?'

'అబ్బో మహ తెలివిగానే అడిగారుగానండి మరి శాస్త్రకారు డేమన్నాడో తెలుపాండీ——అది ఏకమాత్రసక్తి ఉభయతారకమూ అయినా ఉపనాయకరతి రసాభాసమే అవుతుందన్నాడు. ఆ సూత్రంచేత మీవాదం పరాస్తమవుతుంది. ఉదాహరణకు కావలిస్తే కేస్‌లా, ప్రొసీజరుకోడ్ కోట్ చెయ్యమంటే చేస్తాను'

'వద్దులే. అయితే ఆమాటే మరోలా అడుగుతాను. ఈసారి మీ శాస్త్రకారుడి చెవికొరక్కుండా సూటిగా సమాధానం చెబుతావూ?'

'చిత్తం అడగండి'

'ఆ యువతికి చిన్నప్పుడే ఆమె యిష్టానిష్టాలతో ప్రమేయం లేకుండానే పెద్దలు బలవంతంగా ఒక కునికిష్టిరూపి ముసలా



# ★ రసాభాసం ★

డితో పెళ్లి చేసేశారనుకో. ఆవిడ కాతని మీద ప్రేమ కలగలేదు. ఎలా వుంటుంది చెప్పు! అది రమ్యంగా వచ్చేదా? హాస్యంగా పోయేదా? ఆవిడ తనకు తగిన ఒక యువకుడిని హృదయపూర్వకంగా నిష్కల్మషంగా ప్రేమించిందనుకో. పోనీ నీక ఎంత తెలుగానర్సు కుర్రాడివైనా నవ్య నవయువకుడివి గదా. వితంతు పునర్వివాహం ఒక సంస్కరణ అని ఒప్పుకుంటావు గదా. మరి ఒక బాల వితంతువు ఒక అబ్బాయిని ప్రేమించిందనుకో. ఆ అబ్బాయీ ఆమెను ప్రేమించాడు - వాళ్ల శృంగారం ఒక అభినవాభ్యుదయ కావ్యంలో వర్ణితమైందనుకో. అది చదివిన ఒక నవ భావుకుడికి ఆ పాత్రలతో సానుభూతో, సాధారణీకరణమో గలిగి అది అతని హృదయానికి రసంగానే భాసిస్తుందనుకో. అప్పుడేమంటావు? అసలు రసంగాని, రసాభాసంగాని ఆ అనుభూతి పాఠక సామాజిక నిష్ఠమనే కదా అలంకారిక సిద్ధాంతం'

'బాగా సెలవిచ్చారు మేష్టారూ! ఒక చక్రనిపాతం చెప్పినట్లు చెప్పారు...'...

'ఏమి టింతలో ఏదో ఆలోచనలో పడ్డట్లున్నావు!'

'అదాఁ! ఈ పాఠం రేపు మా పరీక్షలకుగాని పనికొస్తుందా అని చూస్తున్నాను.'

'నీకు పరీక్ష పాసవడమన్నది నిష్కామ కర్మ అయితే నీ యిష్టంవచ్చినట్లు రాసుకో.'

'రాయనులెండి. అయితే మరి మేష్టారూ ఆ కావ్యం చదివే పాఠకుల్లో కొందరు ఛాదస్తులకు వాళ్ల విశ్వాసం అభిరుచినీ బట్టి వాళ్ళ మట్టుకది రసాభాసంగానే తోచవచ్చు కదండీ!'

'బాగా అన్నావు. ఇప్పుడిప్పుడే నీకు పాఠాలు బాగా వంటబడుతున్నట్లున్నాయి. అంచేతే మరి యీ మాట ఒప్పుకో! ఒకే కావ్యసందర్భం ఒక్కొక్కపుడు ఒక్కొక్కరికి వారి వారి సంస్కారాన్నిబట్టి ఒకరికి రసంగానూ, వేరొకరికి రసాభాసంగానూ భాసించవచ్చు. ఏం! అసలు సర్వ సాహిత్యమూ అభిరుచి సాపేక్షమే కదుటోయ్'

'అవునండి. అసలు రసాభాసమన్నా, అలంకారికంగా అదేమీ విడ్డూరమైన మాట కాదండి. లోకంలో అందరూ అనుకునేటట్లు వట్టి 'అభాసు' కాదు. రసంలాగే భాసిస్తుంది కాని కేవలరసం కాదని మాత్రమే దాని అర్థం. ఇంతకూ ఏ అలంకారికులూ రసాభాసం కావ్యాల్లో ఉండకూడదని ఎట్టి ఆంక్షలూ పెట్టి వుండలేదు. మహాకవులెందరో రసాభాస ఘట్టాలు ప్రవేశపెట్టారు తమ కావ్యాల్లో. అసలు రస నిర్వహణం కంటె రసాభాస నిర్వహణం అసిధారావ్రత మంటారు పెద్దలు.'

'ఆ అసిధారావ్రతం నువ్వు నిర్వహించినట్లు కనిపిస్తుందే!'

గంగాధరం మౌనం వహించాడు.

'సరే గాని గంగాధరం! నీకు దశవిధ మన్మథావస్థలూ తెలుసును గదూ!'

మళ్లా హుషారుగా అంగుకున్నాడు గంగాధరం - 'దశవిధాలేమిటండీ! ద్వాదశ విధాలు తెలుసు'.

'ఓ రెండాకు లెక్కువే చదువుకున్నావు! అనుభవశాలివి కూడా లాగున్నావు!'

'అబ్బే అదేం లేదండి. కొంద రాలంకారికులు దశవిధాలే చెబితే మరొకాయన ద్వాదశవిధాలు చెప్పాడు. ఆ గ్రంథంకూడా నే చెరుగుదును సుమండీ అని మీతో గొప్ప చెప్పుకోడానికి మాత్రమే అలా చెప్పాను.'

'అతనెవడో నీలాంటివాడే అయి వుంటాడు. ఇంతకీ చెట్టంత మనిషివి మన్మథావస్థలు తెలుసునా అంటే గ్రంథాల్లో చూచానంటా వేమిటయ్యా స్వయంగా తెలుసునని ధీమాగా చెప్పక. షేమ్ ఇన్‌సల్టు నీ కూనీ అలంకార శాస్త్రానికీ. తప్పు తప్పు. మరెప్పుడూ అలా అనకు నాయనా! పోస్టలు ఫోనుకూడా తెలుసునుగదా మన్మథావస్థలంటే ఏమిటో?'

అబ్బే నిజం చెబితే పెద్దవారు గురుస్వరూపులూ మీరేమనుకుంటారోనని అలా అబద్ధమాడేనుగానీండి, వాటి తడాకా నాకు తెలీకనా! కావలిస్తే వాటి సంగతీ సందర్భమూ, పుట్టుపూర్వోత్తరాలూ ఆల్జీబ్రాపరంగా జామెట్రీపరంగా ఈక్వేషన్సూ, గ్రాపులూ వేసి ప్రూఫులు చూపించగలను కాని ప్రస్తుతం మన పరిస్థితి స్వర్గాని కొక్క చీడీ తరవాయిగా వుంది గదా అని చూస్తున్నాను.'

'అంత పనోద్దులే యిప్పుడు. పాపం! నీతో సానుభూతి చూపించే యోగ్యత నాకు లేక పోయిందిగదా అని విచారిస్తున్నాను. నన్ను గురుస్వరూపుణ్ణని గుర్తించావు కూడా కదా మరి, ఆ తప్పుణ్యానికి నాతో అలా నిలువునా అబద్ధం ఆడేస్తావుటయ్యా! ఎంత ద్రోహం! గురుద్రోహం గురుద్రోహికి శిక్ష ఏమిటో తెలుసా?'

'చిత్తం తెలీదండీ'

'మీకు రసప్రకరణం చెప్పిన గురువుగారి యింట్లోవున్న పెంపుడు కుక్క పేరేమిటో తెలుసా?'

'సీజరు'

ఇది ఇటీవలి పేరోయ్! అసలు దాని బారసాల కాయన చేసిన నామకరణం?

'తెలీదండి'

'కేశవరావు!'

'అదేమిటండీ కుక్క కలాంటి పేరు పెట్టారు!'

'దాని కంతా చాలా గాథ వుందిలే. ఆ కేశవరావొకడు గొప్ప గురుద్రోహి. అంటే మీరసప్రకరణం మేష్టారికీ తనకీ గురువైన ఆయనకు పెట్టాడు పేటకం కేశవరావు. అందుమీద ఆ ద్రోహం తనకే జరిగినట్లు భావించి మీ మేష్టారు వాడికితగిన ప్రతీకారం చెయ్యాలని సంకల్పించి అదెం చేతగాక పోనీ చేతిలోని పనిగదా యిలాగన్నా తన కసి కాస్త తీరుతుందని తన పెం




## పూవు మీ అదృష్టం చెప్పగలదు

మీ భవిష్యత్తులో ఏమి జరుగబోవునదిన్నీ, మీ సరియైన దశనుగురించిన్నీ మీరు తెలుసుకొనగోరినట్లయితే ఒక పోస్టు కార్డుపైన మీకు యిష్టమగు ఒక పుష్పము పేరున్నూ, మీరు వ్రాయు తేది, వేళ వివరములున్నూ, మీ సరియైన చిరునామాయున్నూ వెంటనే వ్రాసి పంపండి.

జ్యోతిష శాస్త్రములోని రహస్య గణితము మూలముగా మేము గుణించి, మీరు కార్డు వ్రాసిన తేదీలగాయతు 12మాసములలోను మీయొక్క అదృష్టము, లాభనష్టములు, జీవితమార్గము, ఏ వ్యవహారములో మీకు జయముకలుగునో, మీ ఉద్యోగం విషయంలో మంచిచెడ్డలు, మార్పులు, ఆరోగ్యవిషయము, పరదేశగమనము, తీర్థయాత్రలు, వివాహము, స్త్రీసుఖము, సంతానము, నిధినిక్షేపములు, లాటరీ, అకస్మాద్ద్రవ్యలాభము మొదలగు వానినిగురించి స్పష్టముగా మాసవారీగా వ్రాసి రు. 1-4-0 లకు మాత్రము వి. పి. గా పంపగలము. (వి. పి. చార్జీలు ప్రత్యేకం) దుష్టగ్రహము లేవయినా వున్నయెడల శాంతిచేయు విధానంకూడా తెలుపగలము. వివరములు మా పూచీపైన పంపబడును. మేము పంపిన భోగట్టా మీకు తృప్తిగా నుండనియెడల పైకము వాపసు చేయబడును. ఒకసారి పరీక్షించి చూడుడు. మీ అడ్రసు ఇంగ్లీషులో వ్రాయండి.

Pt. DevDutt Shastri, Raj Jyotishi (WP-13) Jullundur City.

పుడుకుక్కకు వాడిపేరు పెట్టేశారు.'

'మంచిపని చేశారుగాని మరిప్పుడు దాన్నలా పిలవకుండా సీజర్ అని పిలుస్తారేమండీ?'

పాపం ఆయనంటే అదేదో కేశవరావును ఇన్‌సల్టు చేసిన ట్టవుతుందనుకున్నారు గాని ఆపేరుపెట్టిన ఉత్తరక్షణంనుంచీ ఆకుక్క మూడు రోజులు నిరశనవ్రతంపట్టింది-మీ మేష్టరుగారు సంగతి పోల్చుకున్నారు. కుక్క అసలు విశ్వాసానికి పేరుపడ్డ జంతువు. కేశవరావు పేరుపెట్టినందుకు తనకే నామోషీ అని కాబోలు సత్యాగ్రహం చేస్తోంది అని పోల్చుకుని వెంటనే పేరు ఫిరాయించేశారు.'

'అదా సంగతి! అవునుగాని మీరిపుడు దాని ఊసెంగుకెత్తినట్టు.'

'మరి శాస్త్రకారు డేమన్నాడో తెలుసా! గురుద్రోహి అన్నవాడు జంతువుగానైనా కొంత విశ్వాసపడుడు కావాలని వాడికొక్క కునక పునర్జన్మ అనుగ్రహించాడు.

అయ్య బాబోయ్! నిజంగా ఇది శాస్త్రకారుడి మాటేనాండి?'

'మరేమి టనుకున్నావు! కావలిస్తే బృహన్నారదీయానికి గిరీశంగారు వ్రాసిన వ్యాఖ్యానం చూసుకో.'

'నేనంత పాపం ఏమిటి చేశానండీ! అపచారం జరిగిపోయింది. క్షమించండి. ఇహ గురువులతో మరెప్పుడూ అబద్ధ మాడను'

'అయితే ఒకమాటడుగుతాను నిజం చెబుతావూ!'

'చిత్తం ఏమిటి సెలవు?'

'నువ్వు ఒక్కసారి ఇద్దరమ్మాయిలను ప్రేమించావు అవునా!!

చిత్తం'

అది రసాభాసం కాదూ మరి!'

'ససేమి రా కాదు. శాస్త్రకారుడు 'యోషితో బహుసక్తిశ్చే ద్రసాభాస' మన్నాడు కానీండి పురుషుడిమాట కందులో ప్రసక్తిలేదండి'

'పైగా నీలాంటి బహురసిక పురుషాగ్రేసరులనే కాబోలు దక్షిణనాయకు లంటారు ఆలంకారికులు!'

'చిత్తం'—తంచనుగా ముక్తసరిగా అన్నాడు గంగాధరం కాలరు సవరించే పోజుపెట్టి.

'అబ్బో దేవాంతకుడిలా వున్నావే. అయితే వుండు నీపని చెప్తాను. మళ్లా యిందాకటి ప్రశ్నే మరోలా అడుగుతాను.'

'అవశ్యము సెలవిండు'

'మరి ఆ దాక్షిణ్యమేదో స్త్రీలకే యొక్కవయితే వారిని దక్షిణనాయికలని యేల యనరాదు?'

'రామరామ! పాపము శాంతించునుగాక!



"ఏమండీ, నా స్వీయచరిత్ర ఎందాకా రాశారూ?"

అపచారం! అలంకార శాస్త్రానికే మహాపచారం! పవిత్ర భారతీయ పతివ్రతా సంప్రదాయానికే తీరని కళంకం అది!'

'ఆఁ అలారా దారికి. ఇక్కడే పక్షపాత ప్రత్యవాయంలో మెలిక తిరిగిన ఒక మహారహస్యం ఇమిడివుంది తెలుసా? అది విప్పబోతే ఒక మహాభాష్యం. ఇప్పుడా మెలిక విప్పి నిన్ను విసిగించను, కాని ఒకమాట — ఆమె మొదట నీ పెళ్లాంగానో కనీసం ప్రేయసిగానో పరిగణింపబడిన తరవాత ఆమెకు దక్షిణనాయికాత్వం సంక్రమిస్తే నువ్వే ఆమెను అవినీతిపరురాలుగా చూస్తావు. ఆమె దక్షిణనాయికాత్వం నిర్వహించిన పిమ్మటనే నీకు ప్రేయసి అవడం తటస్థిస్తే ఆవిడను మంచి రసికురాలుగా మాత్రమే పరిగణించి ఊరుకుంటావు. అవునా?'

'గిరీశంగారి వన్నారు-మీరే వ్యాఖ్యానం వెలిగిస్తున్నారే!'

'నాయనా! గ్రంథకర్తలతో గాఢ సంబంధం పెట్టుకోదలుచుకున్న నాలాంటి వాడికది తప్పుతుందా మరి! అది సరేగాని ఖచ్చితంగా, ప్రమాణంచేసి, ఒక్కమాట చెప్పు. నువ్వు ఆ యిద్దరినీ ఒక్కలాగే మనస్ఫూర్తిగా ప్రేమించగలుగుతున్నావా?'

'ఆఁ త్రికరణశుద్ధిగా! వాళ్లతోడు!'

'వత్సా! మరి త్రికరణంబులనగా నెయ్యవి?'

'మనోవాక్కాయంబులు'

'రైట్! అందే కరణం బత్యంత ముఖ్యము?'

'మనస్సు'

'రైట్! దానితో యథాశక్తినీ యిచ్చవచ్చిన మచ్చున ప్రేమించుకొనుము. దయచేసి మరా మీది కెగ్రబాకకు.'

'గట్టి చిక్కు తెచ్చిపెట్టారే!'

'నిజమైన ప్రేమ ప్రతిఫలము కోరదురా వత్సా!'

'అదేమిటండీ! నా ప్రేమ సెంటు పెర సెంటు నిజం! అందులో ముఖ్యంగా సరోజని కోసం...' అని పరాకున నోరు జారినందుకు నాలిక కొరుక్కుని మళ్లా—"కావలిస్తే ఇదుగో" అని అగ్గిపెట్టి పట్టుకుని ప్రమాణం చేసేశాడు. వెంటనే సిగరెట్టుకూడా ముట్టించాడు.

'వత్సా! అగ్నిసాక్షిగా ప్రమాణంబు చేసిన నీ ధైర్యధారం ధర్యమునకు మెచ్చితిని అదిమాత్ర మెంత కాదు!'

'అదికాదండీ. ఆ సరోజని కోసం అమాంతం అగ్నిలో దూకమన్నా దూకుతాను.'

'దూకుము. దూకిచూడుము అదుగో చూచితివా! దూరముగా అప్పుడే మెస్సులో నొక ప్రాయ్యి రాజుకొనుచున్నది! నాయనా నీ వన్నట్లనే కానిమ్ము. ఏదీ ఇంటనే యొక్కసారి...'

'ఆఁ! మీరు చెప్పారని చేస్తే ఏంగొప్ప

(55-వ పేజీ చూడండి)

# ★ రసాభాసం ★

(19-వ పేజీతరువాయి)

నాకు! ఏదీ ఆ సరోజనిని అడిగి చూడమనండి.'

'నాయనా! అల్లాటప్పాగా ఆ మాట అనడం ఆచారమైపోయిన నీలాంటి మగ కాయుళ్ళందరూ నిజంగా అంతపనికీ సిద్ధమైతే వాళ్లు తప్పకుండా అడిగి చూసే వుందురు. ఎందుకీ రొడ్డగొట్టు మాటలు గాని ఆ శపథాల కికమీద ఎందుకే నా మంచిది 'అవసరమైతే' అని ఒక ముక్క కూడా చేర్చుకోండి నిజంగా అలాంటి శపథమే చెయ్యవలసిన అవసరం పడితే'

'ఆ ముక్క ఎప్పుడూ వుంచనేవుందండి. అది అధికార సూత్రంబు'

'మరెందుకూ ఈ తర్జన భర్జన లన్నీను! అసలు సంగతి తేల్చేస్తున్నాను. కొంపదీసి ఆ సరోజని నిన్నుగూడా ప్రేమించిం దేమిటి! అది చెప్పుముందు'

'ఏమిటి! మీ రెవరితో మాట్లాడుతున్నారో తెలుసా?'

'నీ యివాళ యొక్క రేపటి నేను నా నిన్నటి అత్మస్వరూపంతో మాట్లాడుతున్నాను'

'ఏమిటో మీమాటలు నాకయోమయంగా వున్నాయి. అసలు మీధోరణే నాకేమిటో విడ్డూరంగావుంది!'

'విడ్డూరమేమీ లేదు నాయనా! ఇంక సరిగ్గా పదిరోజుల్లో నీకళ్ళు పచ్చబారతాయి. అంటే మరేంకాదు నీకొక శుభలేఖవస్తుంది. అందులో మరేంలేదు, సరోజనీ శ్రీనివాసరావుల వివాహముహూర్తం ఎక్కడ ఏరోజున ఎన్నింటికి జరిగేదీ సువర్ణాక్షరాలతో (గిల్టులెటర్సుతో) అచ్చువేయబడివుంటుంది, అడుగున ఆహ్వానము చందనతాంబూలాది సత్కార ప్రసక్తివుంటుంది. ఇంకా అడుగున పవర్ ప్రెస్ వివరాలుంటవి అంతే!'

'ఏమిటేమిటీ! ఈ కులట కొచవటా దొరి కాడు! వాడు వట్టి శఠుడు! ధృష్టుడు! కాదు కాదు మరొకరితో లేచిపోయిన తన భార్య కోసం ప్రాధేయపడిన పరమ దౌర్భాగ్యుడు!'

'వత్సా! శాంతింపుము! శాంతింపుము! మరిప్పుడామె నిన్ను ప్రేమిస్తూవున్నా ఏమయినట్టు?'

'ఏముందీ ఎటుచూసినా రసాభాస!' అని ఒక దీర్ఘనిశ్వాసం విడిచాడు గంగాధరం.

'అనుచిత విభావాలంబనత్వం రసాభాసత్వమ్"అనే రసగంగాధర సూత్రం తక్కిన అలంకారిక సూత్రాలకన్నా చాలా సార్థకమైనట్లు బోధపడింది కదూ!'

'చిత్తం!'

'ప్రకృతం తే ద్వాదశీమావస్థా ప్రాప్తిరస్తు! పునరభ్యుదయ పరంపరాభివృద్ధిరస్తు!' అని ఆశీర్వదించి అప్పటి కంతర్ధానమైపోయాడు తథాగతుడు సమాగ్యభాగ్యగతుడు- ఆ విద్యార్థిలో ఆసన్న భవిష్యత్తులో అవతరించబోయే ఉపాధ్యాయాంశారిరంసువు.

★

## తెల్ల వెంట్రుక లుండవు

రంగులనుచూచి మోసపోవద్దు. అది తాత్కాలికము మా సువాసన "విశ్వకళ్యాణ్ తైలం" అనేక వనమూలికలతో ఆయుర్వేదపద్ధతిలో తయారైనది 56 సం॥ల వయస్సువరకు వెంట్రుకలను నల్లగా వుంచును ఇది గాక మెదడుకు చల్లదనమునిచ్చును ఉన్మాదము, తలనొప్పి వగైరా జబ్బుల రానీయదు. "జ్ఞాపకశక్తి"ని కంటిచూపును వృద్ధిచేయును. కొద్దిగా నెరసివుంటే ఒక సీసా రు 5; 3 సీసాలు రు. 12. సగము నెరసివుంటే ఒకసీసా రు. 6; 3 సీసాలు రు. 15/- పూర్తిగ నెరసివుంటే ఒక సీసా రు. 7/-లు 3 సీసాలు రు. 18/-లు పనిచేయలేదని ఋజువుపర్చిన పూర్తి సొమ్ము వాపసు చేయబడును. కోరినవారికి ఫ్రీ.

INDRA AYURVED BHAVAN,
(A P.) P.O Rajdhanwar (H Bagb).

## మామగారి సైకిలు

[29-వ పేజీ తరువాయి]

భోజనం చెయ్యకుండా, నా రాక కోసమై నిరీక్షిస్తున్న శ్రీమతి కొత్త సైకిలును చూచి ఆశ్చర్యం వెలిబుచ్చింది.

కాని సమాధానం చెప్పకుండానే మేడ మీదకు వెళ్ళి బట్టలు మార్చుకుంటున్నా.

"అయ్యయ్యో కొత్త సిల్కు పంట్లాం అంతా ఏమిటి, ఇలా తయారైంది?" అంది శ్రీమతి పంట్లాన్ని తీసుకుని చూస్తూ.

మౌనంగా ఊరుకున్నా.

"ఆ సైకిలును ఏంచేశారు?" అం..

"వీధి కాలువలో పారేశా,' అని నా మనస్సులోని కోపమంతా వెళ్లబుచ్చుతూ ఇంకో నాలుగు మాటలు ఘాటుగా అంటించా...

పరిస్థితి అవగాహన చేసుకుని "అయ్యో అది అంత బాగులేదు, నడవదు అని తెలిస్తే మిమ్మల్ని ఎందుకు తీసుకువెళ్ళమని బలవంతపెడతాను. మీరు ఇబ్బందిపడడం నాకు సరదావా?" అని క్షమాపణ వేడుకుంది.

తలకు స్నానంచేసి, నాకు యిష్టమయిన చీరా జాకెట్టుతో, కోపంతో నేను నాలుగు మాటలన్నా లక్ష్యపెట్టకుండా, శాంతంగా, సౌమ్యంగా, అమాయకంగా, క్షమాపణ వేడుకొంటున్న శ్రీమతిని చూచేసరికి మెత్తబడ్డా.

దగ్గరకు తీసుకున్నా...

రాత్రి భోజనాలదగ్గర "తను సైకిలు తీసుకెళ్ళేరు. ఏమీ నడవడం లేదట. త్రోవలో ఎంతో ఇబ్బందిపడ్డారు. బాగు చేయించకూడదా?" అంది మామగారితో.

"ఆ...ఆ...అదే నేనూ అనుకుంటున్నా వెధవది ఎప్పటికప్పుడు అశ్రద్ధ అయిపోతూంది...ఇంతకూ అది మనకేతప్ప మరొకరికి లొంగదే" అన్నారు నవ్వుతూ.

అందరం నవ్వుకున్నాం...

* * *

అనుకున్నట్టు శ్రీమతితో సహా కొత్త కాపురానికి వెళ్ళిపోయా...ఆరు నెలల తరువాత పండుక్కి వచ్చాం...కాని నా దృష్టి అంతా ఆ సైకిలుమీదే ఉంది. సైకిలు తీసుకుని వీధిలోకి వెళ్తున్న మా బావమరిది కృష్ణను పిలిచి "ఏమోయ్ నేను క్రిందటిసారి వెళ్ళిన తరువాత సైకిలు బాగు చేయించారా? లేదా?" అన్నా.

"ఆ ఎవరికండీ అంతశ్రద్ధా, తీరికా" అని సైకిలు ఎక్కి వెళ్లిపోయాడు. ఆనాటికీ ఈనాటికి సైకిలు బాగు చేయించనేలేదు. లైసెన్సు కట్టడం అసలే అలవాటు లేదు. పోనీ మామగారు అంత బొత్తిగా జరుగుబాటు లేనివాళ్ళా అంటే నెలకు రెండు వందల ఏభైరూపాయల జీతం. దీనికంతా ఏమిటి కారణం అని ఆలోచించగా "ఆ... ఆ...అదే నేనూ అనుకొంటున్నా... అయినా వెధవది ఎప్పటికప్పుడే అశ్రద్ధ అయిపోతూందీ" అన్న మామగారి మాటలు సమాధానంగా గుర్తుకొచ్చాయి... ★

